యూనిట్ 2

# 9. మన పండుగలు

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



★ చిత్రంలో ఏమేమి కనిపిస్తున్నాయి? ఇవి దేనికి సంబంధించినవి?

★ చిత్రంలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?

★ పిల్లలు క్రిస్మస్ తాతతో ఏం మాట్లాడుతున్నారు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina73 73 28-08-2012 13:33:03

(టీచర్‌గారు తరగతిలోకి వచ్చారు. పాఠం చెప్పడానికి ముందు హైదర్‌ని చూశారు)

**టీచరు** : హైదర్! ఈమధ్య నువ్వు బడికి సరిగా రాలేదెందుకని?




**హైదర్** : రాజస్థాన్ పోయాను టీచర్!

**టీచరు** : రాజస్థానా? ఎందుకు?

**హైదర్** : అక్కడ **అజ్మీర్ దర్గా** షరీఫ్ ఉర్సుకు పోయాను టీచర్!

**టీచరు** : దర్గా అంటే ఏమిటో తెలుసా ?

**హైదర్** : నాకు తెలియదు టీచర్ !

**టీచరు** : వలీలకు ముస్లిములు కట్టే సమాధులను దర్గాలంటారు. వలీలు చనిపోయిన రోజున జరిపే ఉత్సవాన్ని **'ఉర్సు'** అంటారు. అజ్మీర్ దర్గాలో ఇస్లాం కాలమానం ప్రకారం రజ్జబ్ నెల 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు **'ఉర్సు'** ఉత్సవాలు జరుగుతాయి.

**కిరణ్** : రాబర్టు వేలాంగినికి పోయి వచ్చాడు టీచర్!

**టీచరు** : వేలాంగినిలో ఏముంది రాబర్ట్?




**రాబర్ట్** : **వేలాంగిని** తమిళనాడులో ఉంది. అక్కడ మేరీమాత గుడి ఉంది. అక్కడ జాతర బాగా జరుగుతుంది టీచర్!

**టీచరు** : మన రాష్ట్రంలో విజయవాడ దగ్గర గుణదలలో కూడా మేరీమాత గుడి ఉంది తెలుసా?

**రాబర్ట్** : తెలుసు టీచర్! నేను ఆ గుడికి వెళ్ళాను.

**టీచర్** : కిరణ్! నువ్వెక్కడికి వెళ్ళావు?

**కిరణ్** : నేను బెంగాల్ వెళ్ళాను టీచర్! అక్కడ మా నాయన జనపనార మిల్లులో పనిచేస్తాడు. దసరా సెలవుల్లో అక్కడ దుర్గాపూజ బాగా జరుగుతుంది.

**టీచరు** : ఔను. ఆ పది రోజులూ అక్కడ జరిగే దుర్గాపూజను **'శారదోత్సవాలు'** అంటారు.

**వనిత** : మా దగ్గర దసరాకు బొమ్మల కొలువు పెడతారు.

**జయ** : మరి మన దగ్గర దసరా సెలవుల్లో బతుకమ్మ పండుగ కూడా చేస్తాం గదా!


**టీచరు** : ఔను. కొన్ని ప్రాంతాలలో దసరాకు **బొమ్మల కొలువు** పెడతారు. **బతుకమ్మ పండుగ** తెలంగాణా ప్రాంతంలో ఘనంగా జరిగే పండుగ. ప్రత్యేకంగా ఇది స్త్రీల పండుగ. అసలు **బతుకమ్మ పండుగ** ఎలా మొదలైందో మీకు తెలుసా?

**వనిత** : తెలియదు టీచర్! మీరు చెప్పండి.

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina74 74 28-08-2012 13:33:03



**టీచరు** : చోళరాజు ధర్మాంగదుడు ఈ ప్రాంతాన్ని పాలించేవాడు. ఆయన భార్య పేరు సత్యవతి. వాళ్ళ కొడుకులు యుద్ధాల్లో చనిపోయారు. అప్పుడు వాళ్ళు లక్ష్మీదేవిని పూజిస్తే ఆమె వాళ్ళింట్లో అమ్మాయిగా పుట్టింది. ఆమె అయినా సుఖంగా బతకాలని ఆమెకు వాళ్ళు **'బతుకమ్మ'** అని పేరు పెట్టారట.

**జయ** : కథ భలేగా ఉంది టీచర్!

**టీచరు** : ఇంకో కథేమిటంటే, దసరాకు ముందు వచ్చే అమావాస్యను **'మహాలయ అమావాస్య'** **'పితృ అమావాస్య'** లేదా **'పెతరమాస'** అంటారు. దుర్గాదేవి గొప్ప యుద్ధం చేసి మహిషాసురుణ్ణి ఓడించింది. ఆ మర్నాడు యుద్ధంలో అలసిపోయి గౌరీమాత నిద్రపోయింది. ఆమెను లేపడానికి ఆడవాళ్ళంతా పాటలు పాడి పూజలు చేస్తే ఆమె విజయదశమి రోజున లేచింది. **'పెతరమాస'** నుంచి బతుకమ్మ పండుగ మొదలై తొమ్మిది రోజుల తరవాత ముగుస్తుంది.

**జయ** : గౌరీమాతకు పూలంటే ఇష్టం. అందుకని శరదృతువులో వచ్చే ఈ పండుగలో బతుకమ్మను పూలతో పేరుస్తారు. బతుకమ్మ అంటే సాక్షాత్తు గౌరమ్మే కదా! నా కిద్దరు అన్నలు టీచర్! ఈ పండుగ రోజుల్లో ప్రతి రోజునా వాళ్ళు చాలా పూలు తెస్తారు. చాలా చాలా పూలు తెస్తారు. వాటి పేర్లు నాకు తెలియవు. మీరు చెప్పరా టీచర్?



**టీచరు** : బతుకమ్మను పేర్చడానికి తంగేడుపూలు, బంతిపూలు, గునుగుపూలు, కనకాంబరాలు, గన్నేరు, గోరెంక, సలిమల్లె, మంకెన, గులాబి, గుమ్మడి పూలు వాడతారు. తెచ్చిన పూలను పళ్ళెంలో గుండ్రంగా అంచు వెంబడి గోడ కట్టినట్లు పేరుస్తారు. బతుకమ్మ నిలవడానికి మధ్యలో ఆముదపు ఆకులు, గుమ్మడి, కాకర, బీరతీగ ఆకులు ముక్కలు చేసి నింపుకుంటూ పూలను గోపురంలాగా నిలబెడతారు. మొట్టమొదటి బతుకమ్మను **'ఎంగిలిపువ్వు బతుకమ్మ'** అంటారు. ఆ తర్వాత వరసగా మరో ఎనిమిది రోజులు బతుకమ్మను పేరుస్తారు. చివరి రోజు అష్టమి నాడు పెద్దగా పేర్చే బతుకమ్మను **'పెద్ద బతుకమ్మ'** లేదా **'చద్దుల బతుకమ్మ'** అంటారు. బతుకమ్మ అంటే బతుకు నిచ్చే తల్లి అని అర్థం.



**వనిత** : నాకు తెలుసు టీచర్! మా ఇంట్లో ముందరి గుమ్మానికి ఎదురుగా ఉన్న గోడదగ్గర పీటవేసి బతుకమ్మను ఉంచుతాం. అగరొత్తులు ముట్టిస్తాం. ఎదురుగా పళ్ళెంలో పసుపుముద్ద పెడ్తాం. పసుపుముద్దనే గౌరమ్మ అంటాం.

**కిరణ్** : ఔను ! ఇంట్లో ఉన్న పప్పులు, నువ్వులతో ఫలహారాలు చేసి దేవతకు పెడతారు కదా టీచర్!

**టీచరు** : బాగానే గమనించావు కిరణ్! ఇలా చద్దుల బతుకమ్మను తీసుకొని ఊళ్ళోని

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina75 75 28-08-2012 13:33:03

అమ్మలక్కలు అందరూ కలిసి చెరువుకట్ట దగ్గరకో, గుడి దగ్గరకో చేరతారు. బతుకమ్మ చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ, పాడుతూ, ఆడతారు. తరవాత బతుకమ్మలను చెరువు నీటిలో విడిచిపెడతారు. బతుకమ్మ నీళ్ళమీద తేలుకుంటూ పోతుంది.

**వనిత** : బతుకమ్మ దేవతను పూజిస్తే కలిగే లాభం ఏమిటి?

**టీచరు** : బతుకమ్మను కొలిస్తే వాళ్ళ కోరికలు తీరుతాయనీ, ఆయుర్దాయం, సకల సంపదలు కలుగుతాయనీ ఆడవాళ్ళ నమ్మకం. నీళ్ళలో వదిలే ముందు పాడే బతుకమ్మ పాట చాలా బాగుంటుంది.

**అందరు** : మీరు పాడండి టీచర్! మేమందరం వింటాం.

**టీచరు** : అయితే వినండి!



**బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో !**
**శ్రీ గౌరి నీ పూజ ఉయ్యాలో**
**కాపాడి మమ్మేలు ఉయ్యాలో**
**శాంకరీ పార్వతి ఉయ్యాలో**
**తల్లి నిన్నిప్పుడు ఉయ్యాలో**
**కలహంస నడకల ఉయ్యాలో**
**సింహపీఠంబున ఉయ్యాలో**

**బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో**
**చేయ బూనితినమ్మ ఉయ్యాలో**
**కైలాసరాణివే ఉయ్యాలో**
**శంభుని రాణివే ఉయ్యాలో**
**ధ్యానింతుమమ్మరో ఉయ్యాలో**
**కలికిరాణీవమ్మ ఉయ్యాలో**
**చెలియకూర్చుందమ్మ ఉయ్యాలో**

అంటూ పాడతారు. ఇలాంటి పాటలు చాలా ఉన్నాయి. ఈ పాటలో 'ఉయ్యాలో' వంటి మాటలు మళ్ళీ మళ్ళీ చేర్చి పలకడంవల్ల పాటకు లయ వస్తుంది.

**వనిత** : టీచర్ ! ఈ పాటలు వింటూంటే ఎప్పుడెప్పుడు ఈ ఆటను చూద్దామా అనిపిస్తున్నది. ఎప్పుడు ఆడతారు?

**టీచరు** : సాయంత్రం అందరం కాలవ గట్టుకు వెళ్దాం. అక్కడ చాలా బతుకమ్మలను చూడవచ్చు. వాళ్ళతో కలిసి మనం పాడవచ్చు, ఆడవచ్చు.

**వనిత** : సరే టీచర్!


3rd Telugu FL initial pages fina76 76 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో పిల్లలు టీచరుతో ఏం మాట్లాడుతున్నారో ఊహించండి.

(ఆ) బతుకమ్మ పండుగను గురించి విన్నారు కదా ! మీరు ఏయే పండుగలు ఎలా జరుపుకొంటారో చెప్పండి ?

(ఇ) పాఠంలో దసరా సెలవుల్లో పిల్లలు ఎవరెవరు ఎక్కడ గడపడానికి వెళుతున్నారు? మీరైతే ఎక్కడికి వెళతారు ?

(ఈ) బొమ్మల కొలువులలో ఏ ఏ బొమ్మలు పెట్టుకుంటారు ?

(ఉ) పాఠంలో ఉన్న బతుకమ్మ పాటను లయబద్ధంగా పాడండి.

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి.



(అ) పాఠాన్ని బాగా చదవండి. పాఠంలో పండుగ గురించి చెప్పిన వాక్యాల కింద గీతలు గీయండి.

(ఆ) కింది మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

(1) అజ్మీర్ దర్గా షరీఫ్ ఉర్సుకు పోయాను.

(2) గౌరీమాతకు పూలంటే ఇష్టం.

(3) దసరా పండుగలో బొమ్మల కొలువు పెడతారు.

(4) పప్పులు, నువ్వులతో ఫలహారాలు చేసి దేవతకు పెడతారు.

(5) బతుకమ్మను బతుకునిచ్చే తల్లి అంటారు.

(6) అక్కడ మేరీమాత గుడి ఉంది.



(ఇ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?

(1) అజ్మీర్ దర్గా ఉర్సు ఎప్పుడు జరుగుతుంది?

(2) దసరా సెలవుల్లో ఏ ఏ ప్రాంతం వారు ఏ ఏ పండుగలు జరుపుకుంటారు?

(3) బతుకమ్మను ఏ ఏ పూలతో తయారు చేస్తారు?

(4) మేరీమాత గుడులు ఎక్కడెక్కడ ఉన్నాయి?

(5) బతుకమ్మ పండుగరోజున ఏమేమి చేస్తారు?

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina77 77 28-08-2012 13:33:03

## III ఆలోచించి రాయండి



(అ) మీకు నచ్చిన పండుగను ఎలా జరుపుకొంటారో సొంతమాటల్లో రాయండి.

(ఆ) పండుగల రోజున మీరు, మీ ఇంట్లోవాళ్ళు ఏమేం చేస్తారు ?

(ఇ) వచ్చే దసరా సెలవులకు మీరెక్కడికి వెళ్ళాలనుకొంటున్నారు? ఏం చేయాలనుకుంటున్నారో రాయండి ?

## IV పదజాలం



(అ) కింది పండుగల పేర్లు చదవండి. వాటిలో మీరు జరుపుకొనే పండుగలకు '◯' చుట్టండి. వాటితో ఒక వాక్యం రాయండి.



| | | | |
|---|---|---|---|
| వినాయక చవితి | బక్రీద్ | గుడ్ ఫ్రైడే | శ్రీరామనవమి |
| రంజాన్ | దీపావళి | క్రిస్మస్ | మొహర్రం |
| రాఖీపున్నమి | సంవత్సరాది | దసరా | |
| హోలీ | బతుకమ్మ | సంక్రాంతి | |



ఉదా : వినాయక చవితి రోజున వినాయకుని పూజిస్తారు.

ఆ) వాక్యంలో దాగి ఉన్న పదాలను గుర్తించండి. రాయండి.



ఉదా : బలపాలులో 'తాగేవి' పాలు

1. పకోడిలో 'గుడ్లు' పెట్టేది ...........
2. భాగహారంలో 'నగ' ...........
3. అరవిందు ఇంటికి వచ్చాడులో 'విశేష భోజనం' ...........

## V సృజనాత్మకత



(అ) ఈ కింది పాటను చూడండి. పొడిగించి రాయండి.

ఒక్కేసి పూవేసి చందమామ      ఒక్క ఝాము ఆయే చందమామ
ఒక్క ఝాము ఆయే చందమామ      శివపూజ వేళాయే చందమామ
శివపూజ వేళాయే చందమామ      శివుడింక రాడాయే చందమామ
రెండేసి ____________      రెండు ఝాములు ____________

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina78 78 28-08-2012 13:33:03



(ఆ) ఒక చార్టు మీద మీకు నచ్చిన బొమ్మ గీయండి. దానిమీద పూలను అతికించండి. దాన్ని గురించి గేయం రాయండి.

ఉదా : అందమైనది మా బొమ్మ

రంగురంగుల మా బొమ్మ

................................

................................



## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) ఉయ్యాల పదాలతో వచ్చే పాటలను సేకరించండి. పాడండి.

(ఆ) మీ స్నేహితుల ఇళ్ళకు వెళ్ళి పండుగ శుభాకాంక్షలు ఎలా చెబుతారు ?

(ఇ) మీ స్నేహితులు ఎవరెవరు ఏ ఏ పండుగలు జరుపుకొంటారో వివరాలు సేకరించి రాయండి ?

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) పాఠంలో ఎక్కడెక్కడ కామా ( , ) గుర్తు వచ్చిందో చూడండి. ఆ మాటలకింద గీత గీయండి.

ఆ) కింది పేరా చదవండి. ( , ) గుర్తును సరైన చోట ఉంచండి.

దీపావళి పండుగకు టపాకాయలు కొందామని సోము బజారుకు వెళ్ళాడు. అక్కడ కాకరపువ్వొత్తులు చిచ్చుబుడ్లు టపాసులు మతాబులు రాకెట్లు కొన్నాడు. తన స్నేహితులు ఆనంద్ అరవింద్ ఇషాన్ రాబర్టులను పిలిచాడు. అందరూ కలిసి టపాసులు కాల్చారు.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | నాకు తెలిసిన పండుగలను గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పండుగల గురించి సొంతమాటలలో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | మేము జరుపుకునే పండుగల గురించి రాయగలను. | ఔను / కాదు |
| 4. | పాఠంలోని గేయాన్ని పాడిగించగలను. బొమ్మ వేయగలను. | ఔను / కాదు |

**మతమేదైనా మనిషిలోని మంచితనాన్ని పెంచాలి - నారాయణగురు**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina79 79 28-08-2012 13:33:03

యూనిట్ 2

# కాకుల లెక్క

చదువు - ఆనందించు



అక్బర్‌కు బీర్బల్‌తో కబుర్లు చెప్పడమంటే చాలా ఇష్టం. ఏ విషయాన్ని గురించి అయినా బీర్బల్ ఇట్టే విడమరిచి చెప్పేవాడు. తన తెలివయినమాటలతో రాజుగారిని నవ్వించేవాడు. సమయస్ఫూర్తితో నడుచుకొనేవాడు.

బీర్బల్‌ను చూసి తక్కిన పరివారం ఈర్ష్యపడేవారు. "రాజు బీర్బల్‌ను మాత్రమే ఎప్పుడూ సలహాలు అడుగుతూంటాడు. ఆ మాత్రం సహాయం చేయలేని మూర్ఖులమా మనం ?" అని ఒకరితో ఒకరు అనుకొనేవారు. ఆ మాటే రాజును అడుగుదామని అనుకున్నారు. ఒక రోజు బీర్బల్ ఆస్థానానికి రాకముందే తక్కిన పరివారం అంతా రాజు దగ్గరికి వెళ్ళారు.

"రాజా! తమరు ఎప్పుడు ఏ సలహా కావలసివచ్చినా బీర్బల్‌నే అడుగుతారు ఎందుకు ? ఆ మాత్రం సహాయం మేము చేయలేమని మీరు అనుకొంటున్నారా?" అని అడిగారు.

ఇంతలో బీర్బల్ ఆస్థానంలోకి ప్రవేశించి రాజుకు వందనం చేశాడు. అక్బర్ అప్పుడు అందరినీ చూసి ఇలా అన్నాడు;

"ఢిల్లీ నగరంలో ఎన్ని కాకులున్నాయో ఎవరైనా చెప్పగలరా?" విన్నవాళ్ళంతా ఆ ప్రశ్న విని తెల్లబోయారు. ఆ విషయాన్ని గురించి వాళ్ళు ఎప్పుడూ ఆలోచించలేదు. అందరూ ఒకే మాటగా, "మాకు తెలియదు," అన్నారు. "బీర్బల్! నువ్వు చెప్పు; ఢిల్లీలో ఎన్ని కాకులున్నాయి?" "ఏభైవేల, ఏడువందల ముప్పై రెండు," అని ఠకీమని సమాధానం ఇచ్చాడు బీర్బల్. అక్కడ ఉన్నవాళ్ళంతా ఆశ్చర్యపోయారు. బీర్బల్ అంత ఖచ్చితంగా ఎలా చెప్పాడో వాళ్ళకు అర్థంకాలేదు.

"మీకు అంత ఖచ్చితంగా ఎలా తెలుసు? ఒకవేళ మీరు చెప్పిన దానికన్నా ఎక్కువ కాకులు ఉంటేనో?" అని సభలో ఒకరు అడిగారు. "నిజమే! మీరన్నట్టు ఇంకా ఎక్కువ కాకులు కూడా ఉండవచ్చు. కారణం ఏమంటే ఇతర ఊళ్లలో ఉన్న కాకులు కొన్ని ఢిల్లీలో ఉంటున్న తమ బంధువులను చూడ్డానికి వచ్చి ఉండవచ్చు. వాటిని మాత్రం నేను లెక్కపెట్టలేదు. ఎందుకంటే, అవి మళ్లీ తిరిగి వెళ్లిపోతాయి కదా!" అని అన్నాడు బీర్బల్.

"మీరు చెప్పిన సంఖ్యకన్నా తక్కువ కాకులు ఉంటేనో?" అని అడిగారు మరొకరు. "అది కూడా నిజమే! మన ఢిల్లీ నగరంలోని కాకులు దూరప్రాంతాలలో ఉన్న వాటి బంధువుల్ని, స్నేహితుల్ని కలుసుకోడానికి వెళ్ళి ఉండవచ్చు. వాటిని నేను లెక్క పెట్టలేదు," తడుముకోకుండా అన్నాడు బీర్బల్.

"చూశారా! బీర్బల్ బుద్ధికుశలత, సమయస్ఫూర్తి ఎలాంటిదో!" అంటూ సభలోని వారి వంక చూసి చిరునవ్వు నవ్వాడు అక్బర్. వచ్చినవాళ్ళందరూ బుద్ధితెచ్చుకున్నారు. తమ అసూయకు సిగ్గుపడ్డారు.





© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina80 80 28-08-2012 13:33:03